## దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, ఫిబ్రవరి 13 : 2024-25 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్ (రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్) పథకం ద్వారా ఉత్తమ పాఠశాలల ఎంపిక కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రైవేటు ఆంగ్ల మాధ్యమ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తు ఫారాలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయం, కలెక్టరేట్‌లోని మొదటి అంతస్తు(ఎఫ్-26)లో ఈనెల 20న సాయంత్రం 5 గంటల్లోపు సమర్పించాలన్నారు.

## పీడీఎస్ బియ్యం బహిరంగ వేలం

కలెక్టరేట్, ఫిబ్రవరి 13 : ఈనెల 21న జిల్లాలోని పీడీఎస్ బియ్యాన్ని బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్ జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమంగా తరలిస్తుండగా వివిధ కేసులలో స్వాధీన పర్చుకున్న సుమారు 461.40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం వేలం వేయనున్నట్లు తెలిపారు. కాగా ఈనెల 21న బుధవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లోని పౌరసరఫరాల కార్యాలయంలో బియ్యం బహిరంగ వేలం ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనే వారు తమ ఆధార్, పాన్‌కార్డు ప్రతులను డీడీతో సహా సమర్పించాల్సి ఉంటుందన్నారు. వివరాలకు జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయం, కలెక్టరేట్‌లో లేదా80083258 50 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.


**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : SIRCILLA**
S.O.P.No.04 OF 2023
Between:
**Manuka Lingam** ...Peititoner
**To whom so ever concern** ...Respondent
**PUBLIC NOTICE**
1.It is hereby notice to all to whom so ever concern, that the petitioner Manuka Lingam S/o.late Mallaiah filed above SOP to withdraw the PF amount pertaining to my mother late Manuka Devavva in Employees' Provident Fund Organization, Regional office, Karimnagar bearing PF.Account No.AP/5205/A/16074, P.P.O.No.NZ/KRN/00022162 and the said petition posted on:15-02-2024 at 10:30 AM before the above said court.
2.if any person having rights or objections over the PF amount attend before said court on:15-02-2024 at 10:30 AM personally or through advocate and file your objections or claims if any, otherwise the matter will decided on merits as per law.
**By the Order of Senior Civil Judge Sircilla**
Sd/- **VUCHIDI SHARATH KUMAR**
Advocate, Cell: 96668 37720

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All
BUILDING FOR SALE
★ గోదావరిఖని జిఎం కాలనీ లోని మేయిన్ రోడ్‌కు ఉన్న డబుల్ బెడ్ రూం గల బిల్డింగ్ అమ్మబడును. మధ్య వర్తులు లేరు, ఇంటి ఓనర్ సెల్ : 7383437307
NTK-317412
సంపాదించుకోవచ్చు
★ మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-317236
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194




సిరిసిల్ల టౌన్ : సభకు వెళ్తూ నినదిస్తున్న సిరిసిల్ల పట్టణ బీఆర్ఎస్ నాయకులు



సిరిసిల్ల రూరల్ : సభకు తరలివెళ్తున్న పెద్దూరు బీఆర్ఎస్ నేతలు



ముస్తాబాద్ : నల్లగొండ సభకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

# కదిలిన గులాబీ దండు

- బస్సుల్లో జై కేసీఆర్ నినాదాలు చేస్తూ
- నల్లగొండ సభకు పెద్ద సంఖ్యలో తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

**కృష్ణా నది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ మంగళవారం నిర్వహించిన చలో నల్లగొండ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. రైతులు బీఆర్ఎస్ నాయకులు, బస్సుల్లో జై కేసీఆర్ అని నినదిస్తూ ఉత్సాహంగా కదిలివెళ్లారు.**

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 13: నల్లగొండలో బీఆర్ఎస్ మహాసభకు సిరిసిల్ల నుంచి బీఆర్ఎస్ నేతలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద నుంచి బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో వార్డుల వారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో సభకు వెళ్లారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 13: సభకు మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, రైతులు భారీగా తరలివెళ్లారు. ఇక్కడ ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రుద్రంగి, ఫిబ్రవరి 13: నల్లగొండ సభకు రుద్రంగి మండలం నుంచి జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు.



వీర్నపల్లి : సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలు

ఇక్కడ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు గంగం మహేశ్, మంగిలాల్, గజన్‌లాల్, బాబా, చెప్యాల గణేశ్, దయ్యాల నారాయణ, కాదాసు లక్ష్మణ్, గొల్లెం నర్సింగ్, అల్లూరి లచ్చిరెడ్డి, లావుడ్యా మోహన్, సింగారపు గంగారెడ్డి, సంగారపు గంగాధర్, తర్రె గంగారెడ్డి, వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 13: వేములవాడ, వేములవాడ రూరల్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు చలో నల్గొండ సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఇక్కడ జడ్పీటీసీ మ్యాకల రవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి, వైస్ ఎంపీపీ ఆర్‌సీరావు, మాజీ సర్పంచులు ఏశ తిరుపతి, రాంరెడ్డి, సుమన్, వెంకటరమణ, నాయకులు గడ్డం హన్మాండ్లు, బాల్‌రెడ్డి, నరేశ్, ప్రవీణ్, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, సందీప్‌రెడ్డి, మహేశ్, శ్రీనివాస్, బాబు, శ్రీనివాస్, తిరుపతి, రవీందర్‌రెడ్డి, తిరుపతి, అంజనీకుమర్‌తోపాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోనరావుపేట, ఫిబ్రవరి 13 : నల్లగొండ సభకు మండల బీఆర్ఎస్ నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. బస్సులు, వాహనాల్లో సుమారుగా 500 మందికి పైగా నాయకులు జై కేసీఆర్ అంటూ నినదిస్తూ తరలివెళ్లారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్లు రామ్మోహన్‌రావు, నర్సయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు రాఘవరెడ్డి ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 13: నల్గొండ సభకు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట, రగుడు, ముష్టిపల్లి, రాజీవ్‌నగర్, చిన్నబోనాల, పెద్దబోనాల, పెద్దూరు, సర్దాపూర్ గ్రామాల్లోంచి బీఆర్ఎస్ నాయకులు, రైతులు తరలివెళ్లారు. వీరిలో కౌన్సిలర్లు భూక్యారెడ్యానాయక్, పోచవేణి సత్య, పాతూరి రాజిరెడ్డి, ఒగ్గు ఉమ, లింగంపల్లి సత్యనారాయణ, కల్లూరి లత, బుర్ర లక్ష్మి, కోఆప్షన్ సభ్యుడు గొల్లపల్లి బాలయ్య, బీఆర్ఎస్ నేతలు దడిగెల శ్రవణ్‌రావు,వెంకటరమణరావు, వొజ్జల అగ్గిరాములు, శ్రీనాథ్‌రావు, షేక్ అలీ, దేవయ్య, లడ్డుబాయి, గంద్ర రమేశ్‌రావు, రాజేశం, బుర్ర మల్లికార్జున్, విడుగురాళ్ల బాలరాజు, ప్రభుదాస్, బాలయ్య తదితరులు ఉన్నారు.

వీర్నపల్లి, ఫిబ్రవరి13 : నల్లగొండ సభకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, రైతులు ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, నేతలు శ్రీరాంనాయక్, భాస్కర్, రఫీ, సంతోష్, రవి, దేవరాజు, ప్రకాశ్, తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్, ఫిబ్రవరి 13: నల్లగొండ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు వాహనా ల్లో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, ఎంపీపీ జనగామ శరత్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, కల్వకుంట్ల గోపాల్‌రావు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు.

## ఉద్యమ స్ఫూర్తితో నల్లగొండ సభకు

- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, ఫిబ్రవరి 13: హక్కుల సాధన కోసం ఉద్యమ స్ఫూర్తితో నల్లగొండ సభకు మండలం నుంచి భారీ సంఖ్యలో వెళ్లడం అభినందనీయమని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రం నుంచి నల్లగొండ కేసీఆర్ సభకు తరలివెళ్తున్న బస్సుల వాహన ర్యాలీని కొండూరి ప్రారంభించి, మాట్లాడారు. గ్రామాల్లో ఉత్సాహం తో నేతలు లక్ష్యానికి మించి తరలిరావడంతో వారిలో ఉద్యమ స్ఫూర్తి కనిపిస్తుందన్నారు. తమకు పోరాటం కొత్త కాదని, రావాల్సిన వాటా, నిధులు వచ్చే వరకు సమష్టిగా ముందుకు సాగుదామని కొండూరి పిలుపునిచ్చారు. ఇక్కద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, జడ్పీ కోఆప్షన్ అహ్మద్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, వెంకటియాదవ్, గంద్యాడపు రాజు, లింగం యాదవ్, నాగరాజుగౌడ్, లతారెడ్డి, శ్రీమతి, రాజిరెడ్డి, వహీద్, శివయ్య, వెంకటస్వామి ఉన్నారు.



కోనరావుపేట : నల్లగొండకు బస్సులో వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



వేములవాడ రూరల్ : నినాదాలు చేస్తున్న వేములవాడ రూరల్ బీఆర్ఎస్ నాయకులు



రుద్రంగి: నల్గొండ సభకు తరలిన జడ్పీటీసీ, సెస్ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు



ఎల్లారెడ్డిపేట : హరిదాస్‌నగర్ నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

# నీటి సంరక్షణపై దృష్టి సారించాలి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 13: నీటి సంరక్షణ చర్యలపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ సూచించారు. మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటలోని రైతు వేదికలో వాన నీటిని ఒడిసి పట్టుకోవడంలో భాగంగా నేషనల్ వాటర్ మి షన్ నిధులతో నీటి యాజమాన్యం-సంరక్షణ పై ఏఈవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించా రు. దీనికి హాజరైన జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ ఏఈవోలు నీటి సంరక్షణ విధానాలపై అవగాహన కల్పించారు. నీటి సంరక్షణ, రైతు ల పొలాల్లో నీటి యాజమాన్యం, సేంద్రియ ప్రకృతి వ్యవసాయం, సూక్ష్మ నీటి పారుదలపై శిక్షణ అందించామన్నారు. ఈ శిక్షణలో వాలంటరీ సహాయ వ్యవసాయ సంచాలకులు కే సునీత, నేటాఫిమ్ సీనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, అన్నపూర్ణ, మంజులత, ఏరువాక శాస్త్రవేత్త మదన్‌మోహన్, ఏఈవోలు ఉన్నారు.



చంద్రంపేట: రైతు వేదికలో శిక్షణ తరగతుల్లో ఏఈవోలతో జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్

# మహా శివరాత్రి జాతకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- శివరాత్రిలోగా శివార్చన స్టేజీ సిద్ధం చేయాలి
- కలెక్టర్ అనురాగ్ జయంతి
- జాతర ఏర్పాట్ల పరిశీలన

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 13 : వచ్చే నెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించే మహా శివరాత్రి జాతరకు రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లూ పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం వేములవాడ పట్టణంలో అదనపు కలెక్టర్ గౌతమితో కలిసి కలెక్టర్ పర్యటించారు. మహా శివరాత్రి జాతర ఏర్పాట్లు, గుడిచెరువు అభివృద్ధి, సుందరీకణ పనులు, గ్రంథాలయ భవన నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శివార్చన స్టేజీని సిద్ధం చేయాలని, రూ.12 కోట్లతో చేపడుతున్న గుడిచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయ సమీపంలో రూ.1కోటి 45 లక్షలతో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన పనుల పురోగతిలో వేగం పెంచాలని సూచించారు. పట్టణంలోని రహదారి విస్తరణ, డ్రైనేజీ నిర్మాణ పనులను జాతరలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీరి వెంట పంచాయతీరాజ్ ఈఈ సూర్యప్రకాశ్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, తహసీల్దార్ మహేశ్‌కుమార్, ఆలయ ఈఈ రాజేశ్, డీఈ మధు రఘునందన్, ఎలక్ట్రికల్ ఏఈ ద్వారక శేఖర్, పర్యవేక్షకులు వరి నర్సయ్య, పర్యాటక శాఖ ఏఈ జీవన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

## 'పది' ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్

కోనరావుపేట/చందుర్తి, ఫిబ్రవరి 13: కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి మండలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన టీం సభ్యులు క్షేత్రస్థాయిలో సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు తమ బృందంతో పదో తరగతి విద్యార్థుల రికార్డులను పరిశీలించి విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు అందించారు. ఈనెల 17వరకు ఇంటర్నల్ మార్కుల కోసం రికార్డులను పరిశీలించనున్నట్లు హెచ్ ఎం శ్రీనివాస్ తెలిపారు. ఇక్కడ పరిశీలన బృంద ప్రధానోపాధ్యాయులు సునీత, ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారి వినయ్ కుమార్, సభ్యులు మేడికాల అంజ య్య, మహేశ్, మల్లారెడ్డి, కృష్ణ చైతన్య , కేజీబీవీ ఎస్‌వో వనిత తదితరులు ఉన్నారు.

## విద్యుత్ కంచె అమర్చిన ఒకరి అరెస్ట్

రుద్రంగి, ఫిబ్రవరి 13: రూప్లానాయక్ తండాకు చెందిన గుగులోత్ తిరుపతి అటవీ జంతువుల కోసం విద్యుత్ కంచెను ఏర్పాటు చేయడంతో అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి ఏర్పా టు చేసిన విద్యుత్ కంచె తగిలి గుగులోత్ హరిసింగ్ బర్రె మృతి చెందగా హ రిసింగ్ శనివారం ఫిర్యాదు చేశాడన్నారు. విచారణ నిర్వహించి విద్యుత్ కంచె ను అమర్చిన గుగులోత్ తిరుపతిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్‌ఐ పేర్కొన్నారు. అటవీ జంతువుల వేట, పంట పొలాల రక్షణ కోసం విద్యుత్ కంచెను అమర్చితే వారిపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ హెచ్చరించారు.

## గ్యారెంటీలను ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ యత్నం

- ఎంపీ బండి సంజయ్

కోనరావుపేట/వీర్నపల్లి/ ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట, ఫిబ్రవరి 13: ఆరు గ్యారెంటీలను ఎగ్గొంటేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ విమర్శించారు. మంగళవారం ప్రజాహిత యాత్రలో భాగంగా కోనరావుపేట, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లోని పలుగ్రామాల్లో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరు గ్యారంటీల అమలుకు తగ్గ కేటాయింపులు బడ్జెట్‌లో చేయకపోవడమే కాంగ్రె స్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. కొద్ది రోజు ల్లో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున కోడ్ వచ్చిందంటూ వంద రోజుల్లో అమలు చేయలేమని కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు వేయించుకునే కుటిల య త్నం చేస్తున్నదని దుయ్యబట్టారు. ఇక్కడ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ, తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.



వీర్నపల్లి : గర్జనపల్లిలో మహిళలతో మాట్లాడుతున్న ఎంపీ సంజయ్

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో దుండగుల హల్‌చల్

- అర్ధరాత్రి హాస్టల్లో చొరబడి తలుపులు కొట్టిన వైనం
- భయాబ్రాంతులకు గురైన విద్యార్థులు
- కేసు నమోదు చేసిన పోలీసులు

కోనరావుపేట, ఫిబ్రవరి 13: గిరిజన ఆశ్రమ పాఠశాలలోకి ఆర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చొరబడి హల్‌చల్ చేశారు. హాస్టల్ గోడలు దూకి లోపలికి ప్రవేశించి విద్యార్థులను భయబ్రాంతులకు గురిచేశారు. ఈఘటన ఆలస్యంలో వెలుగులోకి రాగా వివరాలు ఇలా ఉన్నాయి. కోనరావుపేట మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు నిద్రిస్తుండగా అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు ఆటోల్లో వచ్చి హాస్టల్‌లో చొరబడ్డారు. అప్పటికే శబ్దాలు విని గమనించిన విద్యార్థులు వారిని చూసి తలుపులను బిగించుకున్నారు. ఈక్రమంలో దుండగులు విద్యార్థులు ఉన్న గదుల తలుపులు కొట్టడంతో విద్యార్థులు భయబ్రాంతులకు గురయ్యారు. విద్యార్థులు అరవడంతో దుండగులు పారిపోయారు. హాస్టల్ వార్డెన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

### విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 13 : 33/11 కేవీ ఫీడర్ మరమ్మతు పనుల కారణంగా బుధవారం రాజన్నపేట, అల్మాస్పూర్, అక్కపల్లి, దుమాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సెస్ ఏఈ పృథ్వీ తెలిపారు. ఉదయం 10 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొంటుందని పేర్కొన్నారు.

## డీపీఆర్వో దశరథం బదిలీ



కలెక్టరేట్, ఫిబ్రవరి 13 : సమాచార, పౌరసంబంధాల శాఖ హైదరాబాద్ ముఖ్య కార్యాలయానికి డీపీఆర్వో మామిండ్ల దశరథం బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల బదిలీ నేపథ్యంలో డీపీఆర్వో మామిండ్ల దశరథం బదిలీ అయ్యారు. ప్రస్తుతం సమాచార హెడ్ ఆఫీసులో అసిస్టెంట్ డైరెక్టర్ హోదాలో మామిండ్ల దశరథం కొనసాగుతూ, రాజన్నసిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మామిండ్ల దశరథం జిల్లా పౌరసంబంధాల అధికారిగా ఐదున్నర సంవత్సరాలు సేవలందించారు. కరీంనగర్ డీపీఆర్వో కార్యాలయంలో అదనపు పౌరసంబంధాల అధికారిగా పనిచేసిన శారదను ఇక్కడికి బదిలీ చేసి ఇన్‌చార్జి డీపీఆర్వోగా నియమించారు.

## బదిలీలు సహజం... సేవలు శాశ్వతం

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- పలువురు జిల్లా అధికారుల బదిలీ, వీడ్కోలు కార్యక్రమం

కలెక్టరేట్, ఫిబ్రవరి 13 : ఉద్యోగ నిర్వహణలో బదిలీలు సహజమని, వారు అందించిన సేవలు శాశ్వతంగా నిలిచిపోతాయని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. పలువురు జిల్లా అధికారులు సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర జిల్లాలకు కేటాయించడంతో వారికి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం సాయంత్రం సన్మానించారు. జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, డీఆర్డీవో నక్క శ్రీనివాస్, డీపీవో రవీందర్, డీపీఆర్వో ఎం.దశరథం, ఎస్డీసీ గంగయ్య, అదనపు డీఆర్డీవో మదన్‌మోహన్, కలెక్టరేట్ జీ సెక్షన్ పర్యవేక్షకుడు రమేశ్ వివిధ జిల్లాలకు బదిలీ కాగా, వారందరినీ ఆడిటోరియంలో శాలువాలతో కలెక్టర్ సన్మానించి వారి సేవలను కొనియాడారు. జిల్లా అభివృద్ధిలో అధికారులు ఎంతో కృషి చేశారని కొనియాడారు. బదిలీ అయిన ఉద్యోగులకు వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎస్.ఖీమ్యానాయక్, పూజారి గౌతమి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు ఆనంద్‌కుమార్, మధుసూదన్, డీటీవో కొండల్‌రావు, జిల్లా అధికారులు ఉన్నారు.



బదిలీ అధికారిని సన్మానిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

### జాతీయ మహిళా దినోత్సవం

జాతీయ మహిళా దినోత్సవం సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా సిరిసిల్ల కలెక్టరేట్‌లో మహిళా సాధికారిక కేంద్రం జిల్లా సంక్షేమ అధికారి మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారు సమాజానికి, మహిళా సంక్షేమానికి చేసిన సేవలను కొనియాడారు. ఇక్కడ జిల్లా సంక్షేమాధికారి పీ లక్ష్మీరాజం, సునంద, రోజా, సిబ్బంది అంజలి, శోభన సిబ్బంది పాల్గొన్నారు.

## 'తెలుగు వెలుగు'కు దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల, ఫిబ్రవరి 13 : తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ, విరాట్ విశ్వ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ సంయుక్త అధ్వర్యంలో జరిగే తెలుగు వెలుగు ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు -2024 సందర్భంగా వివిధ రంగాల్లో కృషి చేసిన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ పాలోజు రాజ్‌కుమారాచార్యులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అక్కపల్లి యాదగిరిగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముకాభిన యం, హరికథ, బుర్రకథ, ఒగ్గుకథ, రంగస్థలం కళాకారులు, భజన, సా మాజిక సేవ, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళా యువజన సంఘాలు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పురస్కారాల ప్రధానోత్సవం హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్‌లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మిగితా సమాచారం కోసం 9100174351, 9441261585 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.